అక్షర దర్బార్
Voice of the people
www.aksharadarbar.com

## పంట మార్పిడితోనే రైతులకు మేలు

- రసాయనాల వాడకం తగ్గించి సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్
- ఎడ్జెర్ల గ్రామంలో విత్తనాలు వేసి పంట మార్పిడి విధానం ప్రారంభం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 250 ఎకరాల్లో 'అర్క తేజస్వి' మిరప సాగు

03



ఆదివారం 26, జూలై 2026 సంపుటి :03 సంచిక :156 పేజీలు :05 వెల ₹5

# తలొగ్గిన కేంద్రం

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా
- తన 'ఎక్స్' ఖాతాలో రాజీనామా లేఖను పోస్ట్ చేసిన మంత్రి
- విద్యార్థి లోకంలో హర్షాతిరేకాలు

02



దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చివరకు దిగివచ్చింది. విద్యార్థులు, యువజన సంఘాలు చేపట్టిన సుదీర్ఘ పోరాటాలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. నీట్ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ధర్మేంద్ర ప్రధాన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా బహిర్గతం చేశారు. విద్యార్థుల ఆకాంక్షలు, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. దేశ యువశక్తి గందరగోళంలో చిక్కుకోకూడదని, విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా చదువుపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వైదొలుగుతున్నట్లు వివరించారు. - అక్షరదర్బార్, న్యూఢిల్లీ





- 152 పేపర్ లీకేజీలు చిన్న విషయం కాదు.. కేంద్రానిదే పూర్తి బాధ్యత
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- డీసీసీ ఆధ్వర్యంలో ఘనంగా క్యాండిల్ లైట్ ర్యాలీ, విజయ యాత్ర

# పోరాటం ఆగదు

02



# భూసేకరణ స్పీడప్

- పరిహారం పంపిణీలో ఆలస్యం వద్దు
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే, గౌరెల్లి, దేవాదుల ప్రాజెక్టులపై సమీక్ష
- రైతులకు సకాలంలో పరిహారం.. ఆటంకాలు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశం

02



# ముందస్తు చర్యలు చేపట్టాలి

- గోదావరి పుష్కరాలు-2027కు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లపై ఏడీజీపీ
- డిజిటల్ నిఘా, కమాండ్ కంట్రోల్ సెంటర్లతో రక్షణకు ఆదేశాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్

02



# పోరాటం ఆగదు

- 152 పేపర్ లీకేజీలు చిన్న విషయం కాదు.. కేంద్రానిదే పూర్తి బాధ్యత
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- డీసీసీ ఆధ్వర్యంలో ఘనంగా క్యాండిల్ లైట్ ర్యాలీ, విజయ యాత్ర




అక్షరదర్బార్, హనుమకొండ: నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలకు నిరసనగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో శనివారం రాత్రి భారీ క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించారు. అలాగే అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తూ డీసీసీ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆధ్వర్యంలో విజయ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పర్కాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**గాంధీ విగ్రహం నుండి..**

హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ కొవ్వొత్తుల ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ వరకు ఉత్సాహభరితంగా సాగింది. నాయకులు, కార్యకర్తలు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..**



ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేపర్ లీకేజీల వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థుల మరణాలు దేశంలో సాధారణ ఘటనలుగా మారడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 152 సార్లు పేపర్ లీకేజీలు జరగడం చిన్న విషయం కాదని, కేంద్రం తన బాధ్యతారాహిత్యాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. తప్పును దిద్దుకోవాల్సిన సమయంలో బీజేపీ నాయకులు దాన్ని సమర్థించుకోవడం సిగ్గుచేటన్నారు.

**అణచివేత సరికాదు..**

హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జీలు చేయడం, కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. విద్యార్థులపై దాడి చేయడం మాని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ, డీసీసీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, శ్రేణులు, విద్యార్థి సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# భూసేకరణ స్పీడప్

- పరిహారం పంపిణీలో ఆలస్యం వద్దు
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే, గౌరెల్లి, దేవాదుల ప్రాజెక్టులపై సమీక్ష
- రైతులకు సకాలంలో పరిహారం.. ఆటంకాలు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశం

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లా పరిధిలోని ప్రధాన ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపును త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఖరాకండిగా ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, జాతీయ రహదారుల సంస్థ (ఎన్ హెచ్ ఏఐ) అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. 163జీ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి, గౌరెల్లి, జె. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం పంపిణీ పురోగతిపై శాఖల వారీగా ఆరా తీశారు.

**హైవే భూసేకరణ పూర్తి.. పరిహారం వెంటనే ఇవ్వాలి**

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిధిలో 163జీ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్... భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగడానికి వీల్లేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**-సమన్వయంతో పనిచేయాలి**

అలాగే గౌరెల్లి, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం పంపిణీ, ఇతర పెండింగ్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలుకు ఎలాంటి అడ్డంకులు రాకుండా మిగిలిన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, భూసేకరణ పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, వెంకన్న, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, భూసేకరణ విభాగ సూపరింటెండెంట్ జగత్ సింగ్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ముందస్తు చర్యలు చేపట్టాలి

- గోదావరి పుష్కరాలు-2027కు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లపై ఏడీజీపీ
- డిజిటల్ నిఘా, కమాండ్ కంట్రోల్ సెంటర్లతో రక్షణకు ఆదేశాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



అక్షరదర్బార్, భూపాలపల్లి: గోదావరి పుష్కరాలు-2027 సందర్భంగా భక్తులకు అత్యంత సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి శుక్రవారం రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో పుష్కర పరిధిలోని జిల్లాల పోలీసు అధికారులు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హాజరయ్యారు.

**ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి**

ఈ సందర్భంగా ఏడీజీపీ మాట్లాడుతూ... పుష్కర ఘాట్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, విస్తృత సీసీటీవీ నెట్‌వర్క్, డ్రోన్ సర్వైలెన్స్‌తో నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణతో పాటు అత్యవసర స్పందన బృందాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.

**-కాళేశ్వరంపై ప్రత్యేక దృష్టి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున, దానికి అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఎస్పీని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, రక్షణ చర్యలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ నరేష్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పండ్ల పంపిణీ

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు స్వర్గీయ నాయిని విశాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని లోహి ఆదర్శ అంధుల పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ నేహాల్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సేవా కార్యక్రమాలే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపక్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శత, సహస్రశత కటాభిషేకం

**సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు చేసిన నాయిని**

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని వారి త్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో శత, సహస్రశత కటాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి పూజలు అందించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

**శ్రీరుద్రేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు**

ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే నాయిని ముందుగా శ్రీ గణపతి మహారాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అర్చనలు చేశారు. ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శత, సహస్రశత కటాభిషేక మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

**- రైతాంగం సంతోషంగా ఉండాలనే పూజలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండాలని, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది ప్రజలంతా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆ రుద్రేశ్వరుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు మంత్రోచ్చారణల నడుమ వేదాశీర్వచనం గావించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.



# పంట మార్పిడితోనే రైతులకు మేలు

- రసాయనాల వాడకం తగ్గించి సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్
- ఎడ్జెర్ల గ్రామంలో విత్తనాలు వేసి పంట మార్పిడి విధానం ప్రారంభం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 250 ఎకరాల్లో 'అర్క తేజస్వి' మిరప సాగు



అక్షరదర్బార్, మహబూబాబాద్: రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి విధానంతోనే రైతులకు, సమాజానికి మేలు జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన గిరిజన రైతు బాదావత్ వీరన్న-బుజ్జి దంపతుల పొలంలో కలెక్టర్ స్వయంగా పెసర విత్తనాలు వేసి పంట మార్పిడి విధానాన్ని ప్రారంభించారు.

**వాతావరణ మార్పులను తట్టుకునేలా సాగు**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు మరియు 'సూపర్ ఎల్-నినో' వంటి వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి వినియోగంతో పండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. కేవలం వరి, మొక్కజొన్నలకే పరిమితం కాకుండా పప్పు దినుసులు, నూనె గింజలు (కుసుమ, ఆయిల్ పామ్, నువ్వులు), కూరగాయల సాగు చేపట్టాలని సూచించారు. యూరియా, పురుగుమందుల వాడకం వల్ల ఆహారంలో పోషకాలు తగ్గి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతోందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించే ఉత్పత్తులకు నగరాల్లో మంచి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిరుపయోగమైన పంటలను కొనుగోలు చేయడానికి వేల కోట్లు వెచ్చించే బదులు, ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్టులు, పాఠశాలలు, కళాశాలలు నిర్మించుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

**- 'అర్క తేజస్వి' మిరప విత్తనాల పంపిణీ**

కార్యక్రమంలో భాగంగా నల్ల తామర పురుగులను తట్టుకునే 'అర్క తేజస్వి' రకం మిరప విత్తనాలను రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. బెంగళూరు ఐసీఏఆర్ రూపొందించిన ఈ రకాన్ని మల్యాల ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు 2022 నుండి పరిశీలించి ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. 2026 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 250 ఎకరాల్లో ఈ రకాన్ని సాగు చేయిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**కోతులకు 'స్టెరిలైజేషన్' ప్రతిపాదన**

ఉపాధి హామీ పథకంలోని యానిమల్ హెల్త్ క్లినిక్స్ ద్వారా కుక్కల మాదిరిగానే కోతులకు కూడా 'స్టెరిలైజేషన్' చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న, ఉద్యాన పరిశోధన స్థానం (మల్యాల) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ. ప్రశాంత్, కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో వృద్ధుడి హత్య..!

నర్సంపేట,అక్షర దర్బార్ :: మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఓ వృద్ధుడు హత్యకు శుక్రవారం రాత్రి గురైన ఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చి సంచలనం సృష్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముస్కుల సాంబరెడ్డి ఒంటరిగా నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ఆయన ఇంటికి వచ్చిన సమయంలో ఆరోగ్య కారణాలతో బట్టల్లోనే మలవిసర్జన చేసుకున్నట్లు సమాచారం. దీంతో ఆగ్రహానికి గురైన ఆయన తమ్ముడి కుమారుడు ముస్కుల రాజిరెడ్డి "నీకు ఎవరు సేవలు చేయాలి" అంటూ వాగ్వాదానికి దిగినట్లు, అనంతరం క్షణికావేశంలో కర్రతో దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ దాడిలో సాంబరెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. .ఘటన అనంతరం శనివారం ఉదయం తాను కొట్టిన దెబ్బలకు సాంబరెడ్డి మృతి చెందాడని నిర్ధారించుకుంటున్న రాజిరెడ్డి మృతదేహాన్ని ఇంటి స్థలంలోనే పూడ్చిపెట్టేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇందుకోసం ఇంటి సమీపంలో గుంత తవ్వుతుండగా అనుమానం వచ్చిన స్థానికులు అడ్డుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. "నేనే చంపాను.. నా ఇంటి స్థలంలోనే పూడ్చిపెడతాను" అని నిందితుడు చెప్పినట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించి జీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రావుల రణధీర్ రెడ్డి తెలిపారు. హత్యకు గల పూర్తి కారణాలు, ఇతర వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కానున్నాయి

# తలొగ్గిన కేంద్రం



- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా
- తన 'ఎక్స్' ఖాతాలో రాజీనామా లేఖను పోస్ట్ చేసిన మంత్రి
- విద్యార్థి లోకంలో హర్షాతిరేకాలు



అక్షరదర్బార్, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చివరకు దిగివచ్చింది. విద్యార్థులు, యువజన సంఘాలు చేపట్టిన సుదీర్ఘ పోరాటాలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. నీట్ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఆయన వెల్లడించారు.

**'ఎక్స్' వేదికగా రాజీనామా లేఖ విడుదల**

తన రాజీనామా లేఖను ధర్మేంద్ర ప్రధాన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా బహిర్గతం చేశారు. విద్యార్థుల ఆకాంక్షలు, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. దేశ యువశక్తి గందరగోళంలో చిక్కుకోకూడదని, విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా చదువుపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వైదొలుగుతున్నట్లు వివరించారు.

**దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు**

నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన తీవ్రమైన అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై గత కొన్నివారాలుగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘాలు పట్టుబట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. విమర్శలు తీవ్రతరం కావడంతో మోదీ ప్రభుత్వం ఈ రాజీనామాకు అంగీకరించక తప్పలేదు.

**విద్యార్థి లోకంలో హర్షాతిరేకాలు**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, విపక్షాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇది విద్యార్థుల ఐక్యకృత పోరాటానికి దక్కిన విజయంగా అభివర్ణించారు. ఇప్పటికైనా దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చి, భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.